తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
సోమవారం
05 జనవరి 2026
పేజీలు : 8
Follow :




## కాంట్రాక్టర్ల లబ్ధి కోసమే ప్రాజెక్టులు

**○ శాస్త్రీయత లేని డిజైన్లతో నిధుల దుర్వినియోగం**

**○ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్**

**హుజురాబాద్, జనవరి 4 (జనంసాక్షి) :**
కాంట్రాక్టర్ల కోసమే గత బీఆర్ఎస్ ప్రభుత్వనీ ప్రాజెక్టులు నిర్మించిందని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ ఆరోపించారు. గత ప్రభుత్వం తెలంగాణ ప్రజల ప్రయోజనాలను పక్కనపెట్టి, కేవలం కాంట్రాక్టర్ల లబ్ధి కోసమేప్రాజెక్టులను నిర్మించిందని విమర్శించారు. ఆదివారం హుజూరాబాద్ పట్టణంలోని సిటీ సెంట్రల్ హాల్ లో నిర్వహించిన డీటీఎఫ్ జిల్లా విద్యా సదస్సు, డీటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ పలకల ఈశ్వర్ రెడ్డి ఉద్యోగ విరమణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోదండరామ్ మాట్లాడుతూ... ప్రాజెక్టుల నిర్మాణం, డిజైన్ విషయంలో కనీస జాగ్రత్తలు పాటించలేదని ఆయన మండిపడ్డారు. కాంట్రాక్టర్లకు ప్రయోజనం చేకూర్చాలనే తొందరలో శాస్త్రీయత లేని డిజైన్లతో నిధులనుదుర్వినియోగం చేశారని అన్నారు. ఒకవేళ నిధులను సక్రమంగా వినియోగించి ఉంటే తెలంగాణ అవసరాలు ఎప్పుడో తీరేవని ఆయన అభిప్రాయపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇప్పటికే విజిలెన్స్ విచారణ, కాగ్ నివేదిక, ఘోష్ కమిటీ నివేదికలు వచ్చాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వీటిపై వేగంగా స్పందించాలని, తప్పు చేసిన కఠిన చర్యలు తీసుకోకపోతే వారిపై భవిష్యత్తులో ఇలాంటి పొరపాటు పునరావృతమయ్యే ప్రమాదం ఉంది అని కోదండరామ్ హెచ్చరించారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం విషయంలో గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల రాష్ట్రానికి భారీ నష్టం వాటిల్లిందని ఆయన పేర్కొన్నారు. జూరాల దగ్గర నిర్మించాల్సిన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును శ్రీశైలంకు మార్చడం వల్ల తెలంగాణ తన వాటా కోసం పోరాడాల్సిన దుస్థితి ఏర్పడింది. ఈ కార్యక్రమంలో వీక్షణం ఎడిటర్ వేణుగోపాల్, జన సమితి నాయకులు ముక్కెర రాజు, డిటీఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రతినిధులు, రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## వ్యర్థాలతో అద్భుతాలు..

**○ వేస్ట్ టు వెల్త్ ఎగ్జిబిషన్ ..**

**○ విద్యార్థులు భిన్నంగా ఆలోచిస్తేనే రాణిస్తారు..**

**గోదావరిఖని, జనంసాక్షి :**
విద్యార్థులు ప్రస్తుత పోటీ ప్రపంచంలో విభిన్న ధోరణిలో సృజనాత్మకంగా,ఆలోచించి ,ఆచరణలో పెడితేనే ఉన్నతంగా రాణిస్తారని నేషనల్ గ్రీన్ క్రాప్స్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ విద్యాసాగర్, ఎన్ టి పి సి కో-ఆర్డినేటర్ అంజన్ కుమార్ అన్నారు, రామగుండం మండల కేంద్రంలోని ఎన్టిపిసి జెడ్పి ఉన్నత పాఠశాలలో వేస్ట్ టు వెల్త్ కార్యక్రమంలో భాగంగా 8 మండలాల, ఉన్నతపాఠశాల విద్యార్థుల చేత ప్రాజెక్టుల ప్రదర్శన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన.. కేజీబీవీ అంతర్గం పాఠశాలకు (ప్రథమ బహుమతి ) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్ టి పి సి జెడ్పిహెచ్ఎస్ రామగుండం పాఠశాలలకు (ద్వితీయ బహుమతి ). జెడ్పిహెచ్ఎస్ మల్యాల, మరియు బసంత్ నగర్ పాఠశాలలకు (తృతీయ బహుమతి) టీజీ ఎంఎస్ లింగాపూర్ పాఠశాలలకు ప్రత్యేక బహుమతి లభించింది. ఈ బహుమతి ప్రధానానికి ముఖ్యఅతిథిగా రామగుండం మండల ఎంఈఓ జింక మల్లేశం, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ జి జయరాజు పాల్గొని బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం పెద్దపల్లి డిఈవో ఆధ్వర్యంలో ఎన్జీసీ కో-ఆర్డినేటర్ జి అంజన్ కుమార్ నిర్వహించగా ఎన్ టి పి సి స్టేట్ కో-ఆర్డినేటర్ విద్యాసాగర్, డిసిపి సెక్రెటరీ ఎం నరేష్ , గోలి కృష్ణ రమేష్ తదితరులు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సిపిఐ పార్టీకి రాజీనామా చేసిన ఎలగందుల రాజయ్య

**○ 1984నుండి సిపిఐ పార్టీలో చురుకైన పాత్ర..**

**○ రెండుసార్లు మండల కార్యదర్శిగా..**

**జడ్పిటిసిగా పోటీ చేసి స్వల్ప మెజార్టీతో ఓటమి**

**చిగురుమామిడి జనవరి 04 (జనంసాక్షి):**
భారత కమ్యూనిస్టు పార్టీ మాజీ మండల కార్యదర్శి,సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు నవాబుపేట గ్రామానికి చెందిన ఎలగందుల రాజయ్య తన ప్రాథమిక సభ్యత్వానికి రాజీ నామా చేస్తూ తన రాజీనామా పత్రాన్ని జిల్లా కార్యదర్శికి పంపినట్లు వారు తెలిపారు.ఆదివారం సుందరగిరిలో విలేకరులతో రాజయ్య మాట్లాడుతూ 1984నుండి ఏఐఎస్ ఎఫ్ విద్యార్థి సంఘంలో పనిచేసినట్లు చెప్పారు.రెండుసార్లు యువజన సంఘం మండల అధ్యక్షుడిగా ఏఐవైఎఫ్ లో,రెండుసార్లు సిపిఐ పార్టీ మండల కార్యదర్శిగా నాలుగు సంవత్సరాలు పాటు పని చేసి ప్రజా సమస్యలపై ఉద్యమించానని వివరించారు. సిపిఐ పార్టీ నుండి జడ్పిటిసి గా పోటీ చేసి స్వల్ప మెజార్టీతో ఓటమిపాలైనట్లు గుర్తు చేశారు.పేద,బడుగు బలహీన వర్గాల పక్షాన ఉద్యమించాల్సినటువంటి సిపిఐ పార్టీ,అధికార కాంగ్రెస్ పార్టీకి వత్తాసు పలకడం తనకు నచ్చడం లేదు అన్నారు.అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుంటే, ప్రశ్నించాల్సిన కమ్యూనిస్టులు అధికార పార్టీకి జేజేలు పలకడం తనను బాధించిందని చెప్పారు. కమ్యూనిస్టు పార్టీలో ఉన్న నాయకుల తీరు, సిద్ధాంతాలకు తగ్గట్టుగా పనితీరు లేకపోవడం నచ్చలేదన్నారు.



ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో సైతం 17గ్రామాల్లో ఒక్క సర్పంచ్ స్థానాన్ని కూడ సిపిఐ కైవాసం చేసుకోకపోవడం బాధ కలిగించిందని రాజయ్య ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజా ఉద్యమాలు, ప్రభుత్వాలను ప్రశ్నించడం మానేసి అధికార పార్టీని ఎత్తుకోవడం వల్లనే కమ్యూనిస్టు పార్టీ పూర్తిస్థాయిలో ఒక సర్పంచ్ స్థానాన్ని గెలుచుకోలేదని రాజయ్య ఆరోపించారు.కమ్యూనిస్టు పార్టీలో ఉంటూ ప్రజల కోసం ఎన్నో ఉద్యమాలు చేయాలని అనిపించినప్పటికీ నాయకత్వం సహకరించడం లేదని,దింతో తాను పార్టీ ప్రాథమిక సభ్యత్వనికి రాజీనామా చేసినట్లు వివరించారు.ప్రస్తుతానికి తాను ఏ పార్టీలోకి వెళ్ళేది లేదని,తన అభిమానులు,తన సన్నిహితులు, గ్రామస్తుల సూచనలు,సలహాల మేరకు తన భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తారని రాజయ్య తెలిపారు.



## సిసి రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే విజయ రమణారావు

**సుల్తానాబాద్,జనవరి 04(జనంసాక్షి) :**
మున్సిపల్ పరిధి లోని స్వప్న కాలనీ లో 35 లక్షలతో నూతనంగా నిర్మాణం చేయనున్న సిసి రోడ్డుకు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ స్వప్న కాలనీ ప్రజల సౌకర్యార్థం సిసి రోడ్డును 12వ,మాజీ వార్డు కౌన్సిలర్ దున్నపోతుల రాజయ్య, దున్నపోతుల మధు  వినతి మేరకు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు మాజీ సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, గాజుల రాజమల్లు, బిరుదు కృష్ణ, చింతల రాజు, పల్ల సురేష్, వేగోళం అబ్బయ్య గౌడ్, ప్రముఖ రైస్ మిల్లు వ్యాపారులు నగునూరి అశోక్, మాడు రి ప్రసాద్, ఐతు రమేష్,అమిరిశెట్టి రాజలింగం, అమీరి శెట్టి తిరుపతి, ఉస్తేం గణేష్, గరిగె శ్రీనివాస్, నోముల శ్రీనివాస్ రెడ్డి, నన్ను, గజ బీన్ కార్ శ్రీనివాస్, హైదర్, ఆవుల శివకృష్ణ, మోబిన్, పహీం,తదితరులు పాల్గొన్నారు.

## అభిమానం..సీఏ రాజశేఖర్ పై పాట రూపంలో



**ఆర్మూర్,జనవరి 3 (జనంసాక్షి):** ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్,సీఏ రాజశేఖర్ పై ఉన్న అభిమానం కాస్త పాట రూపం దాల్చుకుంది.తన అభిమాని అమెరికాలోనీ ఫిలడెలిఫీయాలో నివసించే ఆర్మూర్ కు చెందిన కీర్తన్ పాటను రచించి రూపకల్పన చేశారు.ఆర్మూర్ పట్టణంలోని ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్ రాజశేఖర్ నివాస గృహంలో శనివారం వీడియో పాటను ఆవిష్కరించారు.ఆర్మూర్ కు రాజశేఖరన్న..మేధావి ఒక్కడు రావాలన్న,ఆర్మూర్ గడ్డపై నీవు నడవాలన్న..ఊపు మీద ఉన్న పాటను తన మిత్రులతో కలిసి ఆవిష్కరించి విన్నారు.తనపై అభిమానంతో వీడియో పాటను చిత్రీకరించి ఆవిష్కృతమైన పాటను అందించినందుకు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు రజనీష్ కిరాడ్, దోమల శ్రీనివాస్, రాంప్రసాద్, నూకల శేఖర్, కొండి రామచందర్, టైలర్ వినోద్, ఇస్తాపోద్దీన్, వెంకటరమణ, ఓం ట్రేడర్ గంగా మోహన్, నారా గౌడ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## లఘుచిత్ర నిర్మాణంలో సామాజిక బాధ్యత కలిగి ఉండాలి



**గోదావరిఖని, జనంసాక్షి :** లఘు చిత్ర నిర్మాతలు, దర్శకులు వ్యక్తిగత నియంత్రణతోపాటు సామాజిక బాధ్యత కలిగి ఉండాలని పలువురు పేర్కొన్నారు. నిరీక్షణ ఆర్ట్స్ క్రియేషన్స్ ఆధ్వర్యంలో నిర్మించిన 'అబ్బా!..మీరేది క్లారిటీగా చెప్పరా?' అనే హాస్య లఘుచిత్రాన్ని శనివారం గోదావరిఖని నిరీక్షణ న్యూస్ కార్యాలయంలో సీనియర్ పాత్రికేయులు దయానంద్ గాంధీ, గోదావరి కళాసంఘాల సమాఖ్య గౌరవ సలహాదారులు కాసిపాక రాజమౌళి, సీనియర్ కళాకారులు సిరిపురం శ్రీనివాస్ అతిధులుగా హాజరై చిత్రాన్ని డిజిటల్ గా రిలీజ్ చేసి, నిరీక్షణ న్యూస్ యూట్యూబ్ ఛానల్ లో అప్లోడ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ హాస్య లఘుచిత్రం ఎలాంటి అశ్లీలత లేకుండా ఎంతో నవ్వించిందన్నారు. ఈ లఘుచిత్రంలో నటించిన శ్రీచంద్ పేరబత్తిన, శాంతి నిరీక్షణ, జాన్ ఈవెన్ మంచి హాస్యాన్ని పండించారన్నారు. దర్శకుడు చంద్రపాల్ గతంలోలాగానే మంచి హాస్య లఘుచిత్రాన్ని అందించారని అభినందించారు. ఇంకా ఈ కార్యక్రమంలో లఘుచిత్రంలో లీడ్ రోల్ చేసిన నటి శాంతి నిరీక్షణ, మేజిక్ రాజా, చంద్రపాల్, బెన్ని, లెన్ని తదితరులు పాల్గొన్నారు.

## కోతుల కోసం నడుం బిగించిన పాలకవర్గం



**రామగుండం, జనంసాక్షి :** అంతర్గాం మండలంలోని ఎగ్లాస్పూర్ గ్రామంలో కోతుల బెడద భరించలేక. గ్రామ సర్పంచ్ జూపాక మమత శ్రీనివాస్ ఆధ్వర్యంలో నూతన పాలకవర్గం నడుం బిగించింది.కోతులు గత కొద్ది రోజులుగా గ్రామంలో నానా హంగామా సృష్టిస్తూ.ప్రజలను కొరికి గాయపరచటం.పంటలు కూరగాయల తోటలు ధ్వంసం చేయటం. ఇండ్ల పై కప్పు పెంకులు. రేకులు ధ్వంసం చేయటం తో వాటి బాధ భరించలేని పాలక వర్గం. ప్రజల సంక్షేమం కోసం వినూత్న్న ఆలోచన చేసి.ఆన్లైన్ లో కోతులను బెదిరించేందుకు ప్రత్యేక వేశాధరణ కలిగిన దుస్తులు తెప్పించి. ఆదివారం గ్రామస్తులంతా కలిసి కోతులను గ్రామానికి దూరంగా తరలించారు. కాగా ప్రభుత్వం ప్రత్యేక ద్రుష్టి సాధించి శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు

## ప్రభావవంతమైన ఆరోగ్య జీవితం కోసం వ్యాయామలు అవసరం

### రామగుండం ఏసీపీ మాడత రమేష్



**ముత్తారం జనవరి 04(జనంసాక్షి)** మార్నింగ్ వాకింగ్ చేయడంతో శారీరక పరిస్థితులకు ప్రభావవంతమైన ఆరోగ్య చికిత్స అందుతు ందని రామగుండం ఏసీపీ మాడత రమేష్ అన్నారు. ఆదివారం రోజున రామగిరి మండల కేంద్రం నుండి ముత్తారం మండలంలోని మచ్చుపేట గ్రామం వరకు పోలీస్ సిబ్బందితో కలసి వాకింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడానికి ఆహారం ఎంత అవసరమో,శరీర అవయవాల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి వ్యాయామం,నడక తప్పనిసరి అన్నారు.పురాతన కాలంలో వ్యవసాయం చేసిన గ్రామీణ ప్రజలు ఎంతో ఆరోగ్యవంతంగా ఉండేవారని తెలిపారు.ఈ తరంలో ఎక్కువ మంది శరీర అవయవాలకు పని కల్పించకపోవడంతో అనేక రోగాల బారిన పడుతున్నారని తెలిపారు.శరీరానికి పని కల్పించడం ఇష్టం లేకుంటే ఉదయాన్నే 30 నుండి 50 నిమిషాల పాటు నడవడం అలవాటు చేసుకోవడం వలన శరీరంలోని అనేక తీవ్రమైన వ్యాధులను నయం చేయవచ్చు అని అన్నారు.మార్నింగ్ వాక్ వల్ల శరీరం మొత్తం ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు.ఈ సందర్భంగా మచ్చుపేట గ్రామంలో వాకింగ్ చేస్తున్న సమయంలో పొలం పనికి వెళ్తున్న మహిళ కూలీలతో కాసేపు ముచ్చటించారు.గ్రామాలలో జరుగుతున్న సంఘటనల గురించి అడిగి తెలుసుకున్నారు.మహిళలకు ఏదైనా సమస్యలు ఉంటే వంద నెంబర్ ఫోన్ చేసి పిర్యాదు చేయాలని లేనియెడల దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్కు వెళ్లి ఫిర్యాదు చేయాలని సూచించారు.ఫిర్యాదు చేసిన అతి తక్కువ సమయంలోనే పోలీస్ శాఖ సిబ్బంది చర్యలు తీసుకుంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి,టూ టౌన్ సీఐ ప్రసాద్ ముత్తారం ఎస్సై ఎన్ రవికుమార్,రామగిరి ఎస్సై తడవేన శ్రీనివాస్,మంథని ఎస్సై రమేష్, కమాన్ పూర్ ఎస్సై ప్రసాద్ తోపాటు ముత్తారం రామగిరి మండల పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## వెనిజులా దేశ అధ్యక్షుడు నికోలాస్ మధురో, సిలియా ఫ్లోరస్ అక్రమ అరెస్టును ఖండించండి

### అమెరికన్ సామ్రాజ్యవాదం, యుద్ధోన్మాదం నశించాలి

### వెనిజులా నుంచి అమెరికన్ సైన్యాలు వెనుతిరగాలి

### సి పి ఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ డిమాండ్




**గోదావరిఖని, జనంసాక్షి :** వెనుజులా దేశ అంతర్గత విషయాలలో అమెరికా జోక్యం చేసుకొని, ఆదేశ అధ్యక్షుడిని, ఆయన భార్యను అక్రమ అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ గోదావరిఖనిలో సి పి ఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ. ఆధ్వర్యంలో ప్లే కార్డ్స్ తో ఆదివారం నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ, సి పి ఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఈ నరేష్× లు మాట్లాడుతూ అమెరికా ఐక్య రాజ్యసమితి నియమాలను ఉల్లంఘించి, అంతర్జాతీయ న్యాయ సూత్రాలను ఉల్లంఘించి, వెనిజులా దేశం లోని ఆయిల్ సంపదలను, నిక్షేపాలను కొల్లగొట్టడానికి తప్పుడు ఆరోపణలతో వెనిజులా దేశం పై దాడి చేసి, ఆ దేశ అధ్యక్షుడిని, ఆయన భార్యను అమెరికన్ సైన్యాలు అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. వెనుజులా సార్వభౌమాధికారాన్ని దెబ్బతీసే ఈ చర్యలను మానుకోవాలని వెనిజులా దేశ అంతర్గత విషయాలలో అమెరికా జోక్యాన్ని తీవ్రంగా ఖండించారు. ఆ దేశ ప్రజల ప్రజాస్వామిక హక్కులను కాలరాయడం ఆ దేశ ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని అమెరికా ఏ విధంగా తొలగిస్తుందని ప్రశ్నించారు. ఆ దేశ ప్రజల ప్రజాస్వామిక హక్కులపై అమెరికా దాడిగా అభివర్ణించారు. ప్రపంచ దేశాల ప్రజలు అమెరికా చర్యలను తీవ్రంగా ఎండగట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సి పి ఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు బి అశోక్, చిలుక శంకర్,ఈదునూరి రామకృష్ణ, ఐ రాజేశం, జీ మల్లేశం,ఎం కొమరయ్య, ఐ ఎఫ్ టీ యు నాయకులు పి మొండయ్య,ఎన్ రాజేందర్, గుండు రాజయ్య,ఎస్ ప్రసాద్, కే ఎల్లయ్య, కే ధర్మేందర్,ఏ చంద్రయ్య,గడ్డి రాజు, అజయ్, కాంపెల్లి మల్లేశం, ప్రేమ్ కుమార్. తదితరులు పాల్గొన్నారు.

## లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు

**కామారెడ్డి జిల్లా ప్రతి జనవరి 4 (జనం సాక్షి)** అంధుల అక్షరప్రధాత డా॥లుయిస్ బ్రెయిలీ 217వ జయంతి కార్యక్రమంలో భాగంగా ఆదివారం విజ్ఞాన్ వికలాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో కెక్ కట్ చేసి వెడుకనిర్వహించిన సందర్భంగా విజ్ఞాన్ వికలాంగుల వ్యవస్థాపక అధ్యక్షులు చిప్ప దుర్గాప్రసాద్ మాట్లాడుతూ రెండు కళ్లు మధ్యలో కోల్పోయిన ది?వ్యాంగులకు వారే స్వయంగా బ్రెయిలీ లిపిని కనుక్కోని ప్రపంచ అంధులకు చదువుకొనే అవకాశం కల్పించి సమాజానికి ఆదర్శంగా నిలిచినా మహనియుడు అంధసమాజనికి స్పుర్తిప్రదాత లుయిస్ బ్రెయిలీ అని ఆయనను మనమందరము గుర్తించాలని కోరారు ఇదే స్పూర్తితో ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దివ్యాంగుల సమాజం కోసం సామాజిక భద్రత కల్పించాలని, విద్య, వైద్యం, ఉపాధి దిశగా సంక్షేమ పథకాలు ఏర్పాటుకై కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈకార్యక్రమంలో పంగ రాజు,నరెందర్,కోండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక చేయూత



**కమ్మర్పల్లి04జనవరి(జనంసాక్షి)** మండలంలో ఉప్లూర్ గ్రామం లో కలిసి చదువుకున్న చిన్ననాటి తోటి స్నేహితుడు తోడేటి అజయ్ అనుకోకుండా హఠాత్ మరణం చెందడం జరిగింది .దీనితో వారి కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయ్యారు.నిరుపేద కుటుంబం కావడంతో అతనితో పాటు కలిసి చదువుకున్న 1996-97 పదవ తరగతి మిత్రులందరు (గర్ల్స్ అండ్ బాయ్స్ ) కలిసి ఆర్థిక సహాయం చేద్దామని ముందుకు వచ్చి ఆదివారం రోజున 61500 రూపాయల నగదును వారి కుటుంబ సబ్యులకు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏనుగందుల శైలేందర్,డీసీసీ ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి శ్రీనివాస్,బద్దం తిరుపతి, డాక్టర్ సాయితదితరులు పాల్గొన్నారు.

## తొగర్రాయి గ్రామంలో ఘనంగా చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**సుల్తానాబాద్,జనవరి 04(జనంసాక్షి) :** చదువులతల్లి సావిత్రిబాయి పూలే 195వ జయంతి కార్యక్రమాన్ని మండలంలోని తొగర్రాయి గ్రామంలో ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ చిలుక స్రవంతి సతీష్ హాజరై నివాళులు అర్పించిన అనంతరం మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే అట్టడుగు వర్గాలు అభివృద్ధి చెందాలంటే విద్య ఏకైక మార్గమని తలంచి అట్టడుగు వర్గాలైన ఎస్సీ బీసీ ఎస్టీల మహిళలకు విద్యానందించి, ఎన్నో అవమానాలు బెదిరింపులు ఎదుర్కొని అంటరానితనం అస్పృశ్యతను రూపుమాపిన గొప్ప మహిళ అని కొనియాడారు. సావిత్రిబాయి జన్మదినాన్ని జాతీయ మహిళ,ఉపాధ్యాయ దినోత్సవం గా గుర్తించి జరుపుకోవడం ఆమె చేసిన సేవలకు నిదర్శనమన్నారు. సావిత్రిబాయి ఆశ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని సూచించారు. ధర్మ సమాజ్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కాదాసి రమేష్ ప్రధాన కార్యదర్శి రాజు ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో,మాదిగ జాగృతి సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఏదుల్లా శంకరయ్య తొగర్రాయి గ్రామ సర్పంచ్ చిలుక స్రవంతి సతీష్ బాబు, ఉపసర్పంచ్ గడ్డం శ్యామల అనిల్ గౌడ్, వార్డు సభ్యులు కోళ్ల విజయ్, క్యాదాసి రమేష్ , తుమ్మ లక్ష్మీనారాయణ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు .

## వికలాంగుల పాఠశాల అభ్యున్నతికి కృషి చేస్తున్న విశ్రాంత ఉపాధ్యాయులు



**సుల్తానాబాద్,జనవరి 04(జనంసాక్షి) :** వికాసం వికలాంగుల పునరావాస కేంద్రంలో ఘనంగా అంతర్జాతీయ అందుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సాఫ్ట్వేర్ ఇంజనీర్ దివ్యాంగుడు ప్రవీణ్ కుమార్ హాజరై కేక్ కట్ చేసి, వికలాంగులకు పండ్లు పంపిణీ చేసి వేడుకలను ప్రారంభించారు. సుద్దాల గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు అల్లాడి వెంగళరావు వారి తల్లి సత్తెమ్మ, అత్తమ్మ సత్తెమ్మ జ్ఞాపకార్థం పునరావాస కేంద్రానికి రెండు టేబుల్లు బియ్యం వితరణ చేసి వితరణ చేసి, ఒకరోజు భోజనం కార్యక్రమం ఏర్పాటు చేశారు. స్వయంగా మానసిక వికలాంగులకు భోజనాన్ని వడ్డించారు. మానసిక వికలాంగుల పాఠశాలలో ట్రాన్స్పోర్టేషన్ ప్రాబ్లం ఉందని సెంటర్ నిర్వాహకులు శ్రీనివాస్ తెలుపగా విశ్రాంత ఉపాధ్యాయులు ప్రతినెల 500 రూపాయలు అందించనున్నట్లు ప్రకటించి, మొదటి నెల 500 రూపాయలను నిర్వాహకులకు అందజేశారు. సెంటర్ నిర్వాహకుడు శ్రీనివాస్ కూడా ప్రతినెల 500 రూపాయలు ట్రాన్స్పోర్టేషన్కు అందజేశారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త తుమ్మ రాజ్ కుమార్ మాట్లాడుతూ... మానసిక వికలాంగులను కన్న తల్లిదండ్రులే మోయలేని పరిస్థితుల్లో, పునరావాస కేంద్రంలోని నిర్వాహకులు వారిని కన్నా బిడ్డలుగా అక్కున చేర్చుకొని సెంటర్ నిర్వహించడం అభినందనీయమని అన్నారు. నేడు అందుల దినోత్సవం సందర్భంగా ఒకరోజు ఈ పునరావాస కేంద్రంలో గడపడం సంతోషకరంగా ఉందని అన్నారు. యువ సంకల్ప ఫౌండేషన్ తరపున పునరావాస కేంద్రానికి అండగా ఉంటామని ప్రకటించారు. పునరావాస కేంద్రానికి రెండు బలాలు వితరణ చేసిన గురువులు యువ సంకల్ప ఫౌండేషన్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మానసిక వికలాంగులతో కలిసి అందుల దినోత్సవం రోజున సహపంక్తి భోజనం చేయడం పూర్వజన్మ సుకృతం అని అన్నారు. మానవతావాదులు పునరావాస కేంద్రానికి ఆర్థిక సహాయం అందించి ట్రాన్స్పోర్టేషన్కు అండగా నిలవాలని పిలుపునిచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ ఎంఈఓ ఆరేపల్లి రాజయ్య, సెంటర్ నిర్వాహకులు శ్రీనివాస్, ఎన్ హెచ్ ఎస్ పాఠశాల కరస్పాండెంట్ అన్నమనేని స్వప్న సంతోష్ రావు, యువ సంకల్ప ఫౌండేషన్ సభ్యులు సిబ్బంది సరస్వతి, కల్పన తదితరులు ఉన్నారు.

# నాడు సేవా!!! నేడు సర్పంచ్,!

### సేవా కార్యక్రమాలే సర్పంచ్గా ఘనవిజయం సాధించాయి!

సుల్తానాబాద్,జనవరి 04(జనంసాక్షి) : దీకొండ భూమేష్ చేసిన సేవా కార్యక్రమాలు నేడు సర్పంచ్ గా గణ విజయం సాధించడానికి నాంది పలికాయని,1990 91, పదవ తరగతి గర్రెపల్లి పూర్వ విద్యార్థులు స్పష్టం చేశారు. ఆదివారం ఐతు పల్లి గ్రామ సర్పంచిగా దీకొండ భూమేష్ భారీ మెజార్టీతో గెలుపొందడంతో ఆదివారం, సర్పంచ్ దీకొండ భూమేష్ ను గజమాలతో ఘనంగా సన్మానించి, శాలువా మెమొంటో ఇచ్చి సత్కరించారు. దీకొండ భూమేష్ మొదటి నుండి వార్డు మెంబర్గా ఉప సర్పంచ్ గా ఎంపీటీసీగా సీతారామచంద్రస్వామి దేవస్థాన చైర్మన్గా, లయన్స్ క్లబ్ ప్రతినిధిగా ప్రజలకు సేవలందించి, ప్రజల మనిషిగా గుర్తింపు పొందాడని, గ్రామ ప్రజల మన్ననల్ని చూరగొన్నారనితెలిపారు. సర్పంచ్ గా ధీ కొండ భూమేష్ గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తారని, గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్ది మౌలిక వసతులు కల్పిస్తారని, జిల్లాలోనే గ్రామాన్ని ఉత్తమ గ్రామంగా తీర్చి దిద్దుతారన్న ఆశాభావాన్ని వారు వ్యక్తం చేశారు. ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డును కూడా కైవసం చేసుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో భైరగొని విజయలక్ష్మి, భారతి, గీత, రాజ్యలక్ష్మి, అరుణ, సునీత, వెంకన్న పటేల్, అడప శ్రీనివాస్, దేవరాజ్, శ్రీనివాస్ రెడ్డి, ఓంకార్, రామ్మోహన్, ధర్మారెడ్డి, గౌతమ్, గంగయ్య, సంపత్ రెడ్డి, ఉసాకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, హనుమంత రెడ్డి, ఆంజనేయులు, మహేష్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



### సుందిళ్ల శ్రీ లక్ష్మి నృసింహస్వామి భజన సప్తాహ మహోత్సవాలు ప్రారంభం



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సుందిళ్ల గ్రామంలోని ప్రముఖ దేవాలయమైన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి భజన సప్తహ మహోత్సవములు ఆదివారం ఆలయ పూజారి శ్రీ రుద్రబట్ల జయంత్ శర్మ వేదమంత్రోత్సవాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాల మధ్య నుంచి ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆదివారం ఉదయం 5-00 గంటలకు శ్రీ స్వామి వారికి అభిషేకము, అర్చన, సంకల్పము, రోజున ఉదయం గం 9-30 ని.కు నవగ్రహారాధన, కలశస్థాపనము తదుపరి 'భజన సప్తాహ ప్రారంభం కావడం జరిగింది. 11వ తేదీ ఉదయం గం11-30 ని లకు ఆదివారం గోపాలకాల్వలతో ఊరేగింపుతో ఆలయ ప్రవేశం తో ఈ భజన సప్తాహ మహోత్సవం ముగియనున్నది. ఈ కార్యక్రమంలో సుందిళ్ల గ్రామ సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి దంపతులతో పాటు, మాజీ చైర్మన్లు నరసింహారెడ్డి, బక్కారెడ్డి, ఆలయ ఈవో రాజ్ కుమార్, రవి, రాజిరెడ్డి, సంతోష్ రావు, భక్తులు, భజనపరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భవన నిర్మాణానికై ఎమ్మెల్యేకు వినతిపత్రం



సుల్తానాబాద్,జనవరి 04(జనంసాక్షి) : సుల్తానాబాద్ మండల సిఐటియు వివిధ కార్మిక సంఘాల ఆఫీస్ నిర్మాణానికై స్థలముతో పాటు రూము కేటాయించాలని కోరుతూ ఆదివారం ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుకు మండల కార్మిక సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి నా వంతు కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తాండ్ర అంజయ్య,సిఐటియు సుల్తానాబాద్ మండల కో కన్వీనర్ మాతంగి రాజమల్లు, మహిళా కార్మిక సంఘం సభ్యులు సలోని, లక్ష్మి, రమ, శోభ, పద్మ, ఈశ్వరమ్మ, విజయ, ఐలమ్మ, రైస్ మిల్ ఆపరేటర్ల సంఘం కార్యదర్శి నౌండ్ల బ్రహ్మాచారి, గుమస్తాల సంఘం గౌరవ అధ్యక్షులు హరి కిషన్ , ఉపాధ్యక్షులు వేగోళం శంకర్ గౌడ్ , వేగోళం అనిల్ , ప్రసాద్ , కుమార్,, రాజు, రవీందర్, బండారి స్వామి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్ పాఠశాల విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ



**సుల్తానాబాద్,జనవరి 04(జనంసాక్షి) :** : ఆదివారం,కరీంనగర్ సీతారాం పూర్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ 2026 టోర్నమెంట్లో సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని విజ్ఞాన్ హై స్కూల్ నుండి నలుగురు విద్యార్థుని విద్యార్థులు పాల్గొని అత్యుత్తమ ప్రదర్శన కనపరిచి, అండర్ 14 ఇయర్స్ కాటా విభాగంలో విఘ్నేష్, వరుణ్ తేజ్, సహస్ర బంగారు పథకాలు,మను వర్షిత్ వెండి పతకం సాధించారు. వీరిని పాఠశాల యాజమాన్యం కరస్పాండెంట్ అబ్బు బుచ్చిరెడ్డి, మంకీ ఫిష్ కుంపు గ్రాండ్ మాస్టర్ మదన్ కుమార్ సార్ సీనియర్ మాస్టర్ మానుపాటి ఫిస్ట్ కుంపు అకాడమీ మాస్టర్ జి. సతీష్ అభినందించారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సుడా చైర్మన్

### కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం నిరంతర ప్రక్రియ

### సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్, జనవరి 04 (జనంసాక్షి) :** పలు అభివృద్ధి పనులకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. రేకుర్తి డివిజన్ లో అంబేద్కర్ చౌరస్తా నుండి సమ్మక్క కు వెళ్లే రోడ్డు 15 లక్షలతో 200 మీటర్ల మేర సిసి రోడ్డు నిర్మాణం కొరకు శంకుస్థాపన చేశారు. అనంతరం హుస్సేనీ పురా లో 33వ డివిజన్, 32 డివిజన్ కొంత భాగం మెయిన్ రోడ్డు వరకు 15 లక్షలతో 200 మీటర్ల మేర సిసి రోడ్డు నిర్మాణం కొరకు మరో 5 లక్షలతో ఇరువైపుల మురుగు కాలువ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమం నిరంతర ప్రక్రియ అని గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో అంతర్గత రోడ్లను అభివృద్ధి చేయకుండా గాలికి వదిలేశారని స్థానిక నాయకుల ప్రజల కోరిక మేరకు సుడా నిధులు, ఇతర నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమాలలో డిఈ రాజేంద్ర ప్రసాద్, ఎఈ సతీష్, అజ్మల్ కాంగ్రెస్ నాయకులు రహ్మత్ హుస్సేన్, ఎండి తాజ్ ఆయా డివిజన్ల స్థానిక నాయకులు జక్కుల నాగరాణి మల్లేశ గౌడ్, ఎండి చాంద్, అస్తాపురం రమేష్, అస్థాపురం తిరుమల, షబానా మహమ్మద్, లయక్, సయ్యద్ ఖలీల్, ప్రభాకర్ రెడ్డి, రాజిరెడ్డి, చంద్రయ్య, ప్రవీణ్, గణేష్ ప్రసాద్ రెడ్డి, మహమ్మద్ భారీ, బషీర్, మాసూమ్ ఖాన్, ముల్కల కవిత, షెహన్షా, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మూర్ సర్పంచ్ల ఫోరం అధ్యక్షునిగా శాంతి కుమార్



**ఆర్మూర్, జనవరి 4 ( జనంసాక్షి):**ఆర్మూర్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షునిగా సారంగి శాంతి కుమార్ ఎన్నికయ్యారు. ఆర్మూర్ మండలంలో ఇటీవల కొత్తగా ఎన్నికైన సర్పంచులు ఆదివారం సమావేశమై మండల సర్పంచ్ ల ఫోరంను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా ఖానాపూర్ సర్పంచ్ బోదాసు నర్సింలు, రాంపూర్ సర్పంచ్ శూలం లావణ్య రాజేందర్, ప్రధాన కార్యదర్శిగా పిప్రి సర్పంచ్ బందెల కిరణ్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచ్ల ఫోరాన్ని రాజకీయ పార్టీలకు అతీతంగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సర్పంచ్ లు అంక్సాపూర్ దేవేందర్, చంద్రకాంత్ గౌడ్, లింబాద్రి, కావ్య ప్రవీణ్ గౌడ్, ఎర్రం శ్రీనివాస్, ఏనుగు ప్రనూక నాగరాజ్, పార్థం మనిషా, అప్పాల గణేష్ పాల్గొన్నారు.

# గ్రామ సర్పంచికి ఘనంగా సన్మానం



**కథలాపూర్ మండలం (జనం సాక్షి):** కథలాపూర్ మండలం కలికోట గ్రామసర్పంచ్ రమేష్ ఆర్ ఎంపీగా ప్రజలకు సేవలం దిస్తున్నారు. సర్పంచ్గా సేవ లందించాలని రాజకీయాల్లోకి వచ్చినట్లు ఆయన తెలిపారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్గా గెలిచారు. ఆర్ఎంపీగా ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వైద్య సాయం అందించానని, ఆ సేవలను గుర్తించి ప్రజలు నాకు సర్పంచ్గా అవకాశం ఇచ్చారని పేర్కొన్నారు. సర్పంచ్గా గెలిచిన ప్పటికీ ప్రజలకు అందుబాటులో ఉండి అభివృద్ధి పనులు చేస్తూ.. తన వృత్తి ఆర్ ఎంపీగా పనిచేస్తుంటే సంతోషంగా ఉంటుందన్నారు తెలిపారు.

## టీపీసీసీ అధ్యక్షుడిని కలిసిన పొద్దుటూరి వినయ్ రెడ్డి



**ఆర్మూర్, జనవరి 4 (జనంసాక్షి):**తెలంగాణ టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని హైదరాబాదులోని వారి నివాసంలో ఆర్మూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డిమర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు.సన్మానించిన వారిలో ఆర్మూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయి బాబా గౌడ్ గారు, చైర్మన్ సాయి బాబా గౌడ్,ఇస్సాపల్లి సర్పంచ్ జీవన్,గగ్గుపల్లి సర్పంచ్ గంగాధర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఖాందేశ్ శ్రీనివాస్,శ్రీనివాస్ గౌడ్,కౌన్సిలర్ లు పుల నర్సయ్య,డార్లింగ్ రమేష్ నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కుర్మ పల్లె సర్పంచ్ లక్ష్మి-రాయలింగు యాదవ్



**పెద్దపల్లి,జనవరి 04 (జనం సాక్షి) :** పెద్దపల్లి మండలం కురుమ పల్లె లో నూతన సర్పంచ్ గా ఎన్నికైన సర్పంచ్ గొర్రె లక్ష్మి-- రాయలింగు యాదవ్,. ఉప సర్పంచ్ కుమార్ యాదవ్ శుక్రవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వారితో మాజీ సర్పంచ్ మామిడిపల్లి బాపయ్య లు ఉన్నారు.

## జిల్లా పెరిక సంఘం ప్రధాన కార్యదర్శిగా అల్లె రమేష్

**బోధన్, జనవరి 4 ( జనంసాక్షి ) :** నిజామాబాద్ జిల్లా పెరిక సంఘం ప్రధాన కార్యదర్శిగా సాలూర మండల కేంద్రానికి చెందిన అల్లే రమేష్ నియమితులైనారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనను ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో గ్రామస్తులు ఇల్తేపు శంకర్, అల్లె జనార్ధన్, సొక్కం రవి, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# విభిన్న రంగాలలో రాణిస్తున్న : మల్లు గారి కుటుంబం



**గంభీరావుపేట జనవరి 04 (జనం సాక్షి):** అనేక మంచి సామాజిక కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్నన పొందుతున్న మల్లు గారు నర్సా గౌడ్ కుటుంబాన్ని చూసి బీసీ నాయకునిగా గర్వపడుతున్నారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హన్మాండ్లు అన్నారు , ఆదివారం రోజున గంభీరావుపేట మండల కేంద్రంలో గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా రికార్డు మెజారిటీ తో గెలిచిన మల్లు గారి పద్మ నర్సాగౌడ్లను రాజన్న సిరిసిల్ల జిల్లా బీసీ సంక్షేమ సంఘం పక్షాన శాల్వాలతో పూలమాలతో ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా పర్ష హన్మాండ్లు మాట్లాడుతూ గంభీరావుపేట ప్రజలు మద్యం కు డబ్బులకు ప్రలోభ పడకుండా లొంగకుండా నిజాయితీగా ఓటు వేసి సర్పంచ్ గా మల్లుగారి పద్మ నర్సా గౌడ్ లను గెలిపించినందుకు ఇక్కడి ప్రజలకు పర్ష హన్మాండ్లు ధన్యవాదాలు తెలిపారు,మల్లు గారి నర్సాగౌడ్ ఆధ్యాత్మిక రంగంలో , ప్రజాసేవలో వృద్ధుల అనాధాశ్రమం వంటి విభిన్న రంగాలలో సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్నన పొందుతున్నారని వీరిని సన్మానించడం హర్షణీయం అని పర్ష హన్మాండ్లు అన్నారుకార్యక్రమంలో సిరిసిల్ల బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు తడక కమలాకర్ ఎల్లారెడ్డిపేట మండల శాఖ అధ్యక్షుడు కంచర్ల రాజు ,నాయకులు అక్క పెల్లి బాలయ్య, దేశెట్టి రాజశేఖర్ ,యువ నాయకులు నల్ల శ్రీకాంత్ ,గంభీరావుపేట బీసీ యువజన సంఘం అధ్యక్షులు ఎలక రాజు ,సందీప్ ,మహేష్ పాల్గొన్నారు

## నాణ్యత ప్రమాణాలతో బీటి రోడ్డు నిర్మాణం చేపట్టాలి

**పెద్దపల్లి,జనవరి 04(జనంసాక్షి) :** పెద్దపల్లి మండలం ,హన్మంతునిపేట గ్రామంలో ఆదివారం సమ్మక్క సారలమ్మ గద్దెల వరకు 1 కోటి రూపాయలతో నూతన బిటీ రోడ్డు నిర్మాణం కోసం స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు .చింతకుంట విజయరమణ రావు.తదుపరి.,హాకా ఫార్మర్ సర్వీస్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే ..పెద్దపల్లి మండలం కాసులపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన హాకా ఫార్మర్ సర్వీస్ సెంటర్ ను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించి అనంతరం యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపిన పెద్దపల్లిశాసనసభ్యులు .చింతకుంట విజయరమణ రావు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు శ్రీనివాస్, సంపత్ రావు, కుమార్ గౌడ్,రాజయ్య, శ్రీనివాస్, సంపత్ పెద్దపల్లి మార్కెట్ వైస్ చైర్మన్మరియు వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కమాన్ పూర్ సర్పంచ్, ఉప సర్పంచులకు సన్మానం



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ గ్రామ సర్పంచ్ గా ఇటీవల నూతనంగా ఎన్నికైన రంగు సత్యనారాయణ గౌడ్, ఉప సర్పంచ్ రఫిక్ సోహెల్ లను నాగారం గ్రామ సర్పంచ్ పొనగంటి కుమార్, ఉప సర్పంచ్ ఓడ్నాల శ్రీనివాస్ లు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు కప్పి సన్మానించారు.

## సర్పంచ్ బల్యాల రేఖ సుదర్శన్ని పరామర్శించిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 4 (జనం సాక్షి)**బిక్నూర్ సర్పంచ్ బల్యాల రేఖ సుదర్శన్ ని టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్ర శేఖర్ రెడ్డి విమర్శించారు.బిక్నూర్ ఇటీవలే బిక్నూర్ గ్రామా నికి చెందిన బల్యాల రేఖ సుదర్శన్ సర్పంచ్ అల్లుడు నరేష్ యాక్సి డెంట్ లో ఇటీవలే మరణించడం జరిగింది స్థానిక నాయకుల ద్వారా ఆ విషయం తెలుసుకున్న టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి వారి స్వగృహానికి వెళ్లి ధైర్యం చెప్పి ప్రగాడ సానుభూతి తెలిపి, కుటుంబ సభ్యులను పరామర్శించిన గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, తాజా మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, పంపరి శ్రీని వాస్, జూలూరు చాట్ల వంశీకృష్ణ, బిక్నూర్ మాజీ ఎంపీ టీసీ లక్ష్మి నర్సింలు,12వవార్డ్ మెంబర్ సందీప్, చైతన్య, రవి, దీపక్,ఉన్నారు.

## ఏఎంసీ చైర్మన్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**రుద్రంగి జనవరి 4 (జనం సాక్షి)**రుద్రంగి మండల కేంద్రంలో ని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం ఆవరణలో ఆదివారం ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఏఎంసీ చైర్మన్ చేలుకల తిరుపతి రూపొందించిన 2026 క్యాలెండర్ ను గ్రామ సర్పంచ్ గండి నారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రేణులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ... రైతులకు,రుద్రంగి మండల ప్రజలకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ రెడ్డి,నాయకులు ఎర్రం గంగ నరసయ్య, వేణి దేవేందర్,నరసయ్య,సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్కే కళాశాల రజతోత్సవ సన్నాహక సమావేశము

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 4 (జనం సాక్షి)**స్థానిక ఆర్కె డిగ్రీ అండ్ పీజీ కళాశాల స్థాపించబడి వచ్చే ఏడాదికి 25 సంవత్సరాలు అవుతున్న తరుణంలో కళాశాల యాజమాన్యం మరియు వ్యవస్థాపకులు ఆర్కే కళాశాల సిల్వర్ జూబ్లీ 2026 లో భాగంగా ఆదివారం, కళాశాల ప్రారంభించిన నాటి నుండి ఇప్పుడు పని చేస్తున్న ప్రిన్సిపాల్ వరకు మరియు అడ్మినిస్ట్రేషన్ టీం అందరూ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల అడ్వైజర్స్ గవర్నమెంట్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ విద్యాసాగర్ సర్, రామకృష్ణ సర్ ,కళాశాల కరస్పాండెంట్ సీఈవో డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆర్కే కళాశాల స్థాపించి 25 సంవత్సరంలోకి చేరుకుంటున్న ఈ శుభ సమయంలో కళాశాల స్థాపించినప్పటి నుండి ఇప్పటివరకు పని చేసినటువంటి ప్రిన్సిపాల్ ని అధ్యాపకులని మరియు అడ్మిన్ టీం ఈ వేడుకకి రావడం ఎంతో ఆనందంగా ఉందని ఇప్పటివరకు వేలాది మంది విద్యార్థులకు విద్యను అందించినటువంటి ఈ కళాశాల అభివృద్ధికి అందరూ తోడ్పడాలని ఎంతోమంది విద్యార్థులను ఉన్నత రంగాలలో స్థిరపడేలా చేసినటువంటి ఈ కళాశాలకి అందరూ తమ వంతు కృషి చేయాలనిఇంకా ఎంతోమంది విద్యార్థులలో చైతన్యం నింపడానికి ఎంతో మంది విద్యార్థులకు ఉన్నత తదనంతరం ఆర్కే కళాశాల వ్యవస్థాప కులను మరియు ప్రిన్సిపాల్స్ ని అంతేగాక ఉత్తమ విద్య అందించినటువంటి అధ్యాపకులని సన్మానించి వారికి గిఫ్ట్ ప్రధానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కళాశాల సీఈవో డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి చైర్మన్ భాస్కర రావు, గవర్నమెంట్ రిటైర్డ్ ప్రిన్సి పాల్స్ విద్యాసాగర్, జనార్ధన్ రావు, కళాశాల వ్యవస్థాపకులు రెడ్డి, ఉపేం దర్, ప్రిన్సిపాల్స్, వైస్ ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు పాల్గొన్నారు.



# సెక్యూరిటీ గార్డు లపై దాడి చేసిన డ్రగ్స్, గంజాయి మూకలపై కఠిన చర్యలు తీసుకోవాలి..

- ○ డ్రగ్స్, గంజాయి మాఫియా ను అరికట్టే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి..
- ○ దాడుల్లో గాయపడ్డ ప్రైవేటు సెక్యూరిటీ గార్డు కు మెరుగైన వైద్యం అందించాలి..
- ○ ఏఐటియుసి అర్జీ వన్ అధ్యక్షులు ఎం.ఎ.గౌస్ డిమాండ్..



గోదావరిఖని, జనంసాక్షి :
సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లో పని చేస్తున్న ప్రైవేటు సెక్యూరిటీ గార్డు లపై దాడి చేసిన డ్రగ్స్ గంజాయి మూకలపై కఠిన చర్యలు తీసుకోవాలని, దాడికి గురైనా సెక్యూరిటీ సిబ్బంది కి మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకోవాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆర్జీ వన్ అధ్యక్షులు ఎం.ఎ.గౌస్ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన సింగరేణి ఏరియా హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటున్న సెక్యూరిటీ గార్డులను పరామర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ శనివారం స్థానిక సి.ఎస్.పి వన్ వద్ద కొంతమంది డ్రగ్స్, గంజాయి మూకలు తచ్చాడుతుండగా వారిని వెళ్ళగొట్టేందుకు అక్కడికి వెళ్ళిన సెక్యూరిటీ సిబ్బంది పై దాడికి పాల్పడడంతో వారు తీవ్రంగా గాయపడ్డారని ఆయన పేర్కొన్నారు. సింగరేణి యాజమాన్యం ఇద్దరు పని చేసే చోట ఒక్కరితో పని చేయించడం వల్ల వారు పని చేస్తున్న చోట సరైన రక్షణ లేదని, డ్రగ్స్ గంజాయి మూకల వల్ల సెక్యూరిటీ గార్డు లు దాడులకు గురవుతున్నారని, రక్షణ టూల్స్ అందించడం లేదని ఆయన ఆరోపించారు. అదేవిధంగా సెక్యూరిటీ గార్డు ల సంఖ్య ను పెంచాలని, రక్షణ టూల్స్ అందించాలని ఆయన యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా గనులు, డిపార్ట్మెంట్ ల సమీప ప్రాంతాల్లో సంచరిస్తూ సెక్యూరిటి గార్డు లపై దాడులకు పాల్పడుతున్న డ్రగ్స్, గంజాయి మూకలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## అసెంబ్లీ ఆవరణలో ఎమ్మెల్యేను కలిసిన సర్పంచ్

**రామగుండం, జనంసాక్షి :**
రామగుండం ఎమ్మెల్యే మఖాన్ సింగ్ ను ఆదివారం హైదరాబాద్ లోని అసెంబ్లీ ఆవరణలో కలిసి.అంతర్గాం టీ టీ ఎస్ గ్రామ సర్పంచ్ అంగోతు రవి కుమార్ నాయక్.ఎగ్లాస్ పూర్ ఉప సర్పంచ్ లగిశెట్టి రాకేష్. కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు బరుపటీ తిరుపతి. నాయకులు అభినయ్. బరుపటి సురేష్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి. పూల బొకే ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



# పంటకు చీరలే శ్రీరామరక్ష

**పెద్ద కొడప్గల్ జనవరి 04 (జనంసాక్షి ):**
పంట పెట్టిన నాటి నుంచి చేతికి వచ్చే వరకు రైతుల కష్టాలు వర్ణనాతీతం. పంటను భూమిలో విత్తిన సమయం నుంచి దిగుబడి వచ్చే వరకు అడవి జంతువుల నుంచి, పక్షుల నుంచి రైతులు పంటను కాపాడుకోవడానికి అనేక ప్రయత్నాలు చేస్తూ ఉంటారు. అందులో భాగంగానే పెద్ద కొడప్గల్ మండలంలో కొందరు రైతులు పంటలను రక్షించుకోవడానికి పంట చుట్టూ చీరలను చుట్టారు.



## మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గోదావరి నదిలో పుష్యమాస స్నానాలు

**మల్లాపూర్:జనవరి 04 (జనంసాక్షి)**



మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పవిత్ర గోదావరి నది అయిన మొగిలిపేటలో పుష్య మాస స్నానాలను అన్ని గ్రామాల ఆర్యవైశ్య కుటుంబాలు భక్తిశ్రద్ధలతో చేసినారు. ఈసందర్భంగా గోదావరి నదిలో స్నానాల అనంతరం ప్రత్యేక పూజలు గంగమ్మ తల్లికి చెల్లించుకుని గోదావరిలో చిక్కుడు ఆకులతో దీపాలను వెలిగించి గంగమ్మ తల్లికి మొక్కలు చెల్లించుకున్నారు. మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులందరూ పాల్గొని గంగమ్మఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మైలారపు లింబాద్రిని మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు

## వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం అందజేసిన సుందరం ఫౌండేషన్

**మంథని, (జనంసాక్షి) :**



పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రం పరిధిలోని బాపూజీ నగర్ కు చెందిన కొంతం చందు అనే యువకుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాదులోని ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. కాగా సుందరం ఫౌండేషన్ అధ్యక్షులు బోనాల మల్లయ్య ఆదేశాల మేరకు సుందరం ఫౌండేషన్ ఫౌండర్, మాజీ ఎంపిటిసి బోనాల వెంకటస్వామి ఆదివారం హైదరాబాద్ కు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వైద్య ఖర్చులకు నిమిత్తం ఐదు వేలు ఆర్థిక సాయం అందజేసి అండగా నిలిచారు. ఆర్థిక సాయం చేసి అండగా నిలిచిన వెంకటస్వామికి బాపూజీ నగర్ యువసేన తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

### జనగామ డివిజన్ ను టూ టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో కలపండి

**గోదావరిఖని, జనంసాక్షి:**




రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని ఆరవ డివిజన్ జనగామ ను యైటింక్లయిన్ కాలనీ లోని రెండవ టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో కలపాలని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్ ఒక ప్రకటన లో రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. జనగామ డివిజన్ గతంలో గ్రామ పంచాయతీ గా ఉందని అప్పటి నుంచి ఇప్పటి వరకు దాదాపు ఐదు దశాబ్దాలు గడిచినా ఇప్పటికీ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉందని, దీని వల్ల డివిజన్ ప్రజలకు ఎమైనా అవసరం గానీ, శాంతి భద్రతల సమస్య ఉంటే 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న టూ టౌన్ పోలీస్ స్టేషన్ కు వెళ్ళడం ఇబ్బందికరంగా ఉందని , అదేవిధంగా గ్రామ పంచాయతీ గా ఉన్న జనగామ గ్రామం నోటిఫైడ్ ఏరియా, మున్సిపల్ నుంచి కార్పొరేషన్ లో విలీనం జరిగిందని ఆయన పేర్కొన్నారు. కనుక గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ జనగామ డివిజన్ కు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్నందున ఇందులో విలీనం చేసి డివిజన్ ప్రజలకు ఉపయోగపడే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## బిఆర్ఎస్, బిజెపి మాజీ కార్పొరేటర్ల ప్రోద్బలంతోనే ఓటర్ల తారుమారు

### ఓటర్ల తారుమారులో కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహించాలనడం సరైనది కాదు..

### మారుతి నగర్ 36వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతి గోపి..



**కరీంనగర్, జనవరి 04 (జనంసాక్షి) :** గడిచిన పదేళ్లలో కరీంనగర్ కార్పొరేషన్ లో కొంత మంది బిజెపి, బిఆర్ఎస్ పాలకవర్గ సభ్యుల ప్రోద్బలంతోనే నగరంలోని కార్పొరేషన్ పరిధిలో ఓటర్ల తారుమారు జరిగిందని మారుతి నగర్ 36వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతి గోపి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత మొదటి సారి కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న ఈ ఎన్నికలలో భాగంగా ఎలాంటి అవకతవకలు జరగకుండా ఎన్నికల ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంటే, ఓటమి భయంతో కొంతమంది బిజెపి, బిఆర్ఎస్ మాజీ కార్పొరేటర్లు గ్రామీణ ప్రాంతాలలో తమకు అనుకూలంగా ఉన్నవారిని ఇక్కడ ఓటర్లుగా చూపించడం జరుగుతుందని, అలాగే తమకు బలమైన ప్రత్యర్థులు ఉన్నచోట వారి ఓట్లను తొలగించే కుట్ర చేస్తున్నారని, ఈ వ్యవహారానికి సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, జిల్లా కలెక్టర్ ని బాధ్యులను చేస్తూ బిఆర్ఎస్ నేతలు ఆరోపణలు చేయడం సరికాదని తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి జరిగిన ప్రతి ఎన్నికల్లో పూర్తి పారదర్శకంగా ఎన్నికలు జరిపిన విషయాన్ని బిజెపి, బిఆర్ఎస్ నేతలు గుర్తించాలని పత్రికా ముఖంగా కోరుతున్నానని దొంతి గోపి తెలిపారు.

### కరీంనగర్ సిటీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అంజన్ కుమార్ ని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విఎన్ ఆర్

**కరీంనగర్, జనవరి 04 (జనంసాక్షి) :**



కరీంనగర్ లోని అల్ఫోర్స్ విద్యాసంస్థలకు సిటీ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడి హోదాలో మొదటిసారిగా విచ్చేసిన వైద్యుల అంజన్ కుమార్ కి హార్దిక స్వాగతం తెలిపి పూల మొక్కను అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసి రానున్న రోజుల్లో చేపట్టబోయే పలు పార్టీ కార్యక్రమాలకు చేయూతనిస్తానని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, విఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అల్ఫోర్స్ డా.వి.నరేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో పలువురు యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, విఎన్ఆర్ యువసైన్యం సభ్యులు పాల్గొన్నారు.

# వెనెజువెలాపై అమెరికా భీకర దాడుల్ని ఖండిస్తూ బోధన్ లో డ్రోనాల్డ్ ట్రంప్ దిష్టిబొమ్మ దగ్ధం



**బోధన్, జనవరి 4 ( జనంసాక్షి ) :** బోధన్ పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ వద్ద సి.పి.ఐ (ఎం-ఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా)పార్టీ ఆధ్వర్యంలో వెనెజువెలాపై అమెరికా భీకరమైన దాడులను చేసి, భయానక వాతావరణాన్ని కల్పించడాన్ని నిరసిస్తూ ఆదివారం సి.పి.ఐ (ఎం-ఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా)పార్టీ ఆధ్వర్యంలో బోధన్ పట్టణంలోని హెడ్ పోస్ట్ ఆఫీస్ వద్ద అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సి.పి.ఐ (ఎం-ఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) పార్టీ బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి బి. మల్లేష్ మాట్లాడుతూ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దురహంకారంతో ఒక నియంత లాగా వెనెజువెలాపై దాడులకు పాల్పడడమే కాకా ఆ దేశ అధ్యక్షుడు నికోలస్ మధురో అతని సతీమణి సిరియా పోరెఎస్ ను ఆయన బెడ్ రూమ్ నుండి ఈడ్చుకెళ్లి నిర్బంధించడం దుర్మార్గమైన చర్యను తీవ్రంగా ఖండించారు. ప్రపంచంలోనే అత్యధికంగా వెనెజువెలా లో 303 బిలియన్ వ్యారెళ్లకు పైగా చమురు నిక్షేపాలు ఉన్నాయని, ప్రపంచవ్యాప్తంగా చమురు నిక్షేపాల్లో ఇది ఐదవ వంతు అని అట్టి చమురు నిక్షేపాలపైన ఆధిపత్యం కోసమే ఈ దాడులను కొనసాగిస్తుందని,ఇలాంటి దాడుల మూలంగా మనలాంటి పేద దేశాలకు దాని ప్రభావంతో ఆయిల్ ధరలు పెరిగి నిత్యావసర సరుకుల ధరలు పెరిగి పేద ప్రజలపై భారం పడే అవకాశాలు ఉన్నాయని అందుకే ఈ యుద్ధాలను వ్యతిరేకించాలన్నారు. ఈ కార్యక్రమంలో బి. సాయిలు,సిహెచ్. రమేష్, ఇర్షాద్, బాబుమియా, బి.భూషణ్ గౌడ్,బుడ్డన్న పోశెట్టి, ఎస్కే గుళ్ళు దాదా, ఎస్ కే షకీల్, జి. పీరయ్య, టి. రమేష్, ఎన్.శంకర్, సాయిలు, వాయిద్, ఎం.శంకర్, బీర్కూర్ రాములు, సయ్యద్ ఖాదర్, గౌడే సాయిలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పులి శ్రీనివాస్‌కు మాతృ వియోగం

## లయన్స్ కంటి ఆసుపత్రికి నేత్రాలు దానం



**ఎడపల్లి, జనవరి 4 (జనంసాక్షి) :** ఎడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాస్ కు మాతృ వియోగం కలిగింది. పులి శ్రీనివాస్ తల్లి పులి పద్మావతి (94) ఆదివారం అనారోగ్యంతో మృతి చెందింది. ఎంతో సౌమ్యురాలిగా, ప్రతీ ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించే పులి పద్మావతి నేడు లేరనే విషయాన్ని ఏఆర్పి క్యాంపు ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ మేరకు ఆదివారం మధ్యాహ్నం గ్రామంలోని స్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. అంత్యక్రియలలో ప్రముఖులు హాజరై నివాళులర్పించారు.

**లయన్స్ కంటి ఆసుపత్రికి నేత్రదానం**

కాగా పులి పద్మావతి మరణించడంతో ఆమె నేత్రాలను లయన్స్ కంటి ఆసుపత్రికి దానం చేశారు. ఈ మేరకు లయన్స్ కంటి ఆసుపత్రి బాధ్యులు నేత్రాలను సేకరించారు.

# బల్యారేఖ సుదర్శన్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ప్రభుత్వ సలహాదారు





కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 4 (జనం సాక్షి) కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం సమీపంలో నూతన సంవత్సర రోజున జరిగిన విషాదకర రోడ్డు ప్రమాదంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ తీవ్రగ్ర్భాంతి వ్యక్తం చేశారు ఈ ప్రమాదంలో మృతి చెందిన బిక్కనూరు సర్పంచ్ బాల్యాల రేఖ సుదర్శన్ కుటుంబ సభ్యులను ఆయన ఆదివారం పరామర్శించారు. కొత్త ఏడాది ఉత్సాహంగా ప్రారంభం కావాల్సిన వేళ, బిక్కనూరు పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకురాలు, సర్పంచ్ బల్యాల రేఖ సుదర్శన్ కుటుంబంలో రోడ్డు ప్రమాదం రూపంలో పెను విషాదం నెలకొంది. కామారెడ్డి కలెక్టరేట్ వద్ద జరిగిన ఈ ప్రమాద వార్త తెలిసిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు.షబ్బీర్ అలీ బాధిత కుటుంబాన్ని సందర్శించి, వారిని పరామర్శించారు. రేఖ సుదర్శన్ తో పాటు వారి కుటుంబ సభ్యులను కలిసి ధైర్యం చెప్పారు. పార్టీ పరంగా, వ్యక్తిగతంగా తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# తండ్రీ కొడుకుల మృతితో శోకసంద్రంలో ఉన్న బాధిత కుటుంబాన్ని పరామర్శించిన పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ



రామగిరి **జనవరి 4 (జనంసాక్షి) :** మంథని నియోజకవర్గం లోని రామగిరి మండలంలోని నాగేపల్లి గ్రామంలో తండ్రి కొడుకులు నూతన సంవత్సరం రోజున ఒకే కుటుంబంలో వరుసగా చోటుచేసుకున్న తండ్రీ?కొడుకుల మృతి ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. అనారోగ్యంతో తండ్రి ఎరుకల రాజేశం మృతి చెందగా, అదే రోజున ఆకస్మిక గుండె నొప్పితో కొడుకు ఎరుకల శ్రీకాంత్ కూడా కన్నుమూయడంతో కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. ఈ హృదయ విదారక ఘటనకు సంబంధించి విషయం తెలుసుకున్న పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చిన ఎంపీ వంశీకృష్ణ, ఈ దుర్ఘటన పట్ల తన తీవ్ర సంతాపాన్ని తెలియజేస్తూ, తండ్రీ?కొడుకుల ఆకస్మిక మృతి తీరని లోటని అన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరపున అందాల్సిన సహాయంపై అధికారులతో మాట్లాడతామని హామీ ఇచ్చారు.

# మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్న చిగురుమామిడి యువకుడు..

## వైద్య ఖర్చులకోసం 4లక్షల ఎల్ ఓసి మంజూరు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్..

## మంత్రి పొన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు..



**చిగురుమామిడి జనవరి04 (జనంసాక్షి):** గత కొంతకాలంగా మూత్ర పిండాల వ్యాధితో బాధ పడుతునన్న కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన చెరుకు వంశీ(18) అనే యువకుడి వైద్య ఖర్చులకోసం రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ 4లక్షల రూపాయల ఎల్ ఓసిని మంజూరు చేశారు. బాధితులు వంశీ మాజీ జెడ్పిటిసి గీకురు రవీందర్ తోపాటు కాంగ్రెస్ నాయకుల దృష్టికి తన సమస్యను తీసుకెళ్లగా,వెంటనే వారు మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లారు.రెండు కిడ్నీలు పూర్తిగా పని చేయక పోవడం వల్ల కిడ్నీ మార్పిడి చేయాల్సిన అవసరం ఉందని,తన తల్లి కిడ్నీ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్న ఆపరేషన్ కు డబ్బులు ఇబ్బందిగా ఉండడంతో ప్రభుత్వ సహాయం కోసం మంత్రిని కలిసినట్లు చెప్పారు.స్థానిక నాయకులు చొరవ చూపి రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ ను సంప్రందిచారు.మంత్రి వర్యుల సహకారంతో బాధిత కుటుంబానికి వైద్య చికిత్స కోసం 4లక్షల రూపాయల ఎల్ ఓ సి మంజూరు చేయించి మంజూరు పత్రాన్ని అందజేశారు.నాలుగు లక్షల ఎల్ఓసి అందజేయడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ చెరుకు రాజు,వారి కుటుంబ సభ్యులు మంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు,ఏఎంసీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,మాజీ జెడ్పిటిసి సభ్యులు గీకురు రవీందర్,డిసిసి ప్రధాన కార్యదర్శి చిటమల్ల రవీందర్ తో పాటు బుర్ర శ్రీనివాస్ గౌడ్, పోతర్ల శివాంజనేయులు, సిరవేణి సంపత్,గుజ్జుల రాజు,పెనుకుల సంపత్,బెజ్జంకి జాక్స్ కుమార్,కక్కేర్ల సంపత్ గౌడ్,ముద్రవేణి కుమార్, పొగాకుల శ్రీకాంత్,కాశవేణి ఓదెలు,చకిలం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్‌ను సత్కరించిన ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్

**యైటింక్లయిన్ కాలనీ జనవరి 04 (జనంసాక్షి):** సింగరేణి ఓసీపీ-3లో దొంగలను ఎదుర్కోని కేబుల్ ఎత్తుకపోకుండా కాపాడినందుకు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్‌ను ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహమ్మద్ సత్కరించారు. ఆర్జీ-2 ఏరియాలోని ఓసిపి -3 క్వారీలోకి గురువారం రాత్రి ఆరుగురు కేబుల్ దొంగలు రాగ ధైర్యంగా ఎదుర్కొని కేబుల్ ఎత్తుకెళ్ళకుండా చూసి సంస్థకు నష్టం వాటిల్లకుండా చేసిన ఆర్‌బిఎస్. ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ గర్రెపెల్లి సతీష్‌ను ఆదివారం ఃఏరియా సెక్యూరిటీ శాలువాతో సత్కరించి, ప్రోత్సాహంగా ఐదు వందల రూపాయల నగదును అందజేశారు. ఈ సందర్భంగా సెక్యూరిటీ ఆఫీసర్ మాట్లాడుతు సెక్యూరిటీ సిబ్బంది సంస్థ ఆస్తుల పరిరక్షణే ధ్యేయంగా పనిచేయాలన్నారు. కేబుల్ ఎత్తుకెళ్ళకుండా కాపాడిన సతీష్ మిగతా సిబ్బందికి ఆదర్శ ప్రాయుడన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఇన్ స్పెక్టర్ పి.రాజయ్య, షిఫ్ట్ జమేదార్ తక్కళ్ళ రాములు, మహమూద్, మహబూబ్ ఆలీ, శ్రీనివాస్ రావు, సీనియర్ సెక్యూరిటీ గార్డులు, ప్రైవేట్ సెక్యూరిటీ సూపర్ వైజర్ సాయితేజ పాల్గొన్నారు.

